# డిప్యూటీ సీఎంని కలిసిన సర్వ శిక్షా అభియాన్ ప్రతినిధుల బృందం

5



కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్

మంగళవారం 07 జనవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ఉపాధ్యాయులు, సిబ్బంది సమ్మె... మూతపడ్డ దుమ్ముగూడెం కస్తూర్బా పాఠశాల






- పాఠశాలలో ఎవరూ లేకపోవడంతో ఇళ్లకు వెళ్లిపోయిన విద్యార్థినిలు
- ఆగోమ్య గోచరంగా విద్యార్థినిల చదువులు
- పరీక్షలు సమీపిస్తున్న వేళ ఆందోళనలో విద్యార్థినిల తల్లిదండ్రులు
- 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు అయినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయని ప్రభుత్వం
- సమ్మె చేస్తున్న ఉపాధ్యాయులు సిబ్బందితో ప్రభుత్వం చర్చలు జరిపి సమ్మె విరమింపచేయాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి

**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

ఇటు ఉద్యోగులు తమ డిమాండ్లు పరిష్కరించాలని ఐక్యతతో చేస్తున్న సమ్మె, అటు సమస్యలు పరిష్కరించకుండా మొండి పట్టుదలతో ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. దీంతో మందలో ఎడ్లు ఎడ్లు కొట్లాడుకొని చిన్న లేగలకు దెబ్బలు తగిన సొంతంగా ఉంది కస్తూరిబా పాఠశాల విద్యార్థుల పరిస్థితి. తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిబ్బంది గడిసిన 2024 డిసెంబర్ 10వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మెతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్త అన్ని పాఠశాలలతో పాటు దుమ్ముగూడెం గ్రామంలో గల కస్తూరిబా పాఠశాల కూడా మూతపడింది. ఈ దుమ్ముగూడెం కస్తూరిబా పాఠశాలకు చెందిన 18 మంది ఉపాధ్యాయినీలు పదిమంది వర్కర్లు ఈ నిరవధిక సమ్మెలోకి వెళ్లారు. ఈ పాఠశాలలో ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న 240 మంది విద్యార్థులు ఈ పాఠశాలలు విద్యనభ్యసిస్తూ ఉండగా ప్రస్తుతం ఈ పాఠశాలలో ఉపాధ్యాయులు లేక చదువు చెప్పేవారు లేక కడుపునిండా తిని చదువుకుందాం కనీసం అన్నం వండి పెట్టే వారు కూడా లేరు దీంతో విద్యార్థులు చేసేది లేక తమ ఇళ్లకు వెళ్లిపోయారు. ప్రస్తుతం ఈ పాఠశాల మిగతా 2లో..

# కబడ్దార్ రమేష్ బిధూరి...

- మండి పడ్డ ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్...
- దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో బీజేపీ నేత దిష్టి బొమ్మ దహనం
- ప్రియాంక పై వివాదాస్పద వ్యాఖ్యలకు ఖమ్మంలో నిరసన జ్వాలలు

4



# వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న సీతానగరం రైతులు

- పది రోజుల వ్యవధిలో రెండుసార్లు వ్యవసాయ మోటార్ల వైర్లు దొంగతనం
- దొంగతనాలు అరికట్టేందుకు పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలని కోరుతున్న రైతులు



5

# సావిత్రిబాయి పూలే ఎక్సలెన్స్ అవార్డుకు ఖమ్మం వాసి

దగ్గుపాటి రమాదేవికి దక్కిన అవార్డు



4

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

4



## యూత్ ఫెస్టివల్ పోటీలలో క్రాంతి విద్యార్థుల ప్రతిభ




**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో కాకతీయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ తరపున ఖమ్మం కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన యువజన ఉత్సవాలలో క్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొని, అత్యున్నత ప్రతిభ కనబరిచి వివిధ పోటీలలో బహుమతులు సాధించడం జరిగినది. ఈ పోటీలలో బహుమతులు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, చైర్మన్ వాసిరెడ్డి సునీత ప్రత్యేకంగా అభినందించారు. జూనియర్ విభాగంలో వ్యాసరచన పోటీల్లో జాలాది అనూష ప్రథమ , పెట్రాట్రిక్ పోయెమ్ విభాగంలో ఎస్కే నగీన ప్రథమ , రంగోలి పోటీల్లో కే తిరుపతమ్మ ద్వితీయ , పోస్టర్ పెయింటింగ్ విభాగంలో నిఖిలేంద్ర ద్వితీయ మరియు క్విజ్ పోటీల్లో ఎస్ కే రియాజ్, భాగ్యలక్ష్మి, విష్ణు తృతీయ మరియు ఎలక్యూషన్ పోటీల్లో ఈ ప్రవీణ్ తృతీయ బహుమతులు సాధించినట్లు విద్యాసంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, ఎన్ఎస్ఎస్ పిఓ లింగారావు , ప్రిన్సిపల్ కృష్ణారావు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో సత్తా చాటిన హర్షిత్



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

ఈనెల 5వ తారీఖున ఆదివారం రోజున షాదీఖానా ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఉమ్మడి పది జిల్లాల నుంచి వెయ్యి మందికి పైగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఆర్ జె సి బ్రాంచ్ లో మూడో తరగతి చదువుతున్న విద్యార్థి జీ హర్షిత్ అండర్ 14 కటావిభాగంలో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనపరిచి బంగారు పతకం సాధించారు. ఇటువంటి అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ మునుగోటి రవి గారు బాబుకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల యొక్క సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్నారని దానిలో బాగా కరాటేను నేర్పిస్తున్నామని ప్రతి ఒక్కరూ ఆత్మ రక్షణ కొరకు కరాటే నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ శ్రీ హర్ష రాజుగారు మాట్లాడుతూ నేటి బాలబాలికలందరు ఆత్మ రక్షణకే కోసమే కాకుండా ఆరోగ్యానికి కూడా కరాటే నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హర్షిత్ తల్లిదండ్రులైనటువంటి మాధురి, సైదులు మరియు కరాటే మాస్టర్ ఆరిఫ్ ని పాఠశాల ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ మల్లెంపాడు శ్రీధర్ గారు డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య డీజీఎం చేతన మధుర కోఆర్డినేటర్ కృష్ణ రావు ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతి ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి ప్రైమరీ ఇన్చార్జి మనీ స్వాతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని బాలుడిని అభినందించారు.

# ఉపాధ్యాయులు, సిబ్బంది సమ్మె... మూతపడ్డ దుమ్ముగూడెం కస్తూర్బా పాఠశాల

(మొదటిపేజీ తరువాయి..)

గదులకు తాళాలు వేసి నిర్మానుషంగా ఉంది. పదవ తరగతి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సమీపిస్తుండగా ఉపాధ్యాయుల నిరవధిక సమ్మెతో పాఠశాల మూతపడటంతో మా పిల్లల చదువుల పరిస్థితి ఏంటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. నాణ్యమైన విద్య అందుతుందని కోటి ఆశలతో ఈ పాఠశాలలో చేర్పిస్తే అనుకోని ఈ పరిస్థితి ఎదురవడంతో ఏం చేయాలో పాలుపని స్థితిలో తల్లిదండ్రులు ఉన్నారు. ఒక ప్రభుత్వ విద్యా సంస్థ ఒక్కరోజు మూతపడితేనే సవా లక్ష నిబంధనలు అడ్డువచ్చే ప్రస్తుత పరిస్థితులలో ఏకంగా 25 రోజులపాటు ఒక ప్రభుత్వ విద్యాసంస్థ మూతపడిందంటే ప్రభుత్వము అధికారులు పిల్లలకు అందించే విద్య పట్ల ఆ వ్యవస్థ పట్ల ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చని తల్లిదండ్రులు వాపోతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమ్మె చేస్తున్న వారి సమస్యలు పరిష్కరించడానికి ముందుకైనా రావాలి లేదా వారితో సానుకూల చర్చలు జరిపి సమ్మెను విరమింప చేయాలి. కానీ తెలంగాణ







రాష్ట్ర ప్రభుత్వం సమ్మెలో ఉన్న ఉపాధ్యాయులు సిబ్బందితో రెండుసార్లు చర్చలు జరిపినా ఆ చర్చలు సఫలం కాలేదు. దీంతో సమ్మె కొనసాగుతునే ఉంది. సమ్మె ఎప్పుడు ముగుస్తుందో తెలియని పరిస్థితి. ఇండ్లకు వెళ్లిన విద్యార్థినిలు మా పాఠశాలకు ఉపాధ్యాయులు వచ్చేదేమోనని ఆశతో అప్పుడప్పుడు రావడం తిరిగి నిరాశతో వెళ్లడం ప్రస్తుతం ఇది జరుగుతున్న పరిస్థితి. గత నాలుగు రోజుల నుండి ఇతర పాఠశాలల్లో చెందిన ఇరువురు ఉపాధ్యాయనీలను ప్రభుత్వం ఈ పాఠశాలకు తాత్కాలికంగా ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఈ పాఠశాలలో పాఠశాల ప్రధాన గేటుకు తాళం వేసి భద్రపరిచే వాచ్మెన్ కూడా లేకపోవడంతో ఆ పాఠశాలకు చెందిన విలువైన సామాగ్రి ఉంటుందో, లేదో కూడా తెలియని పరిస్థితి. ఓ ప్రభుత్వ పాఠశాల ఎవరూ లేకుండా నిర్మానుషంగా ఉండటం ఇదే ప్ర ప్రథమమని పలువురు వాపోతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్ధాంతరంగా ఆగిపోయిన కస్తూరిబా పాఠశాల విద్యార్థుల చదువులను సజావుగా సాగడానికి సమ్మె చేస్తున్న ఉపాధ్యాయులు సిబ్బందితో చర్చలు జరిపి సమ్మె విరమింపజేసి విధులలో చేరేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# విద్యుత్ యూనియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా ఎం. ప్రసాద్






**సిద్దిపేట బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ ఎన్నికలు సిద్దిపేటలో 4.5 తేదీలలో జరిగినాయి. ఈ మామహాసభలలో ఖమ్మంకు చెందిన ఎం. ప్రసాద్ ను రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్గా ఎన్నుకోవడం జరిగింది. ప్రసాద్ గారు విద్యుత్ శాఖ లో వివిధ పదవులు చేసి ఇప్పుడు రాష్ట్రస్థాయి పదవికి ఎంపికయ్యారు. గతంలో ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా, కంపెనీ కార్యదర్శిగా మూడు దఫాలుగా పనిచేసి ప్రస్తుతం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్గాఎంపికయ్యారు. గత 25 సంవత్సరాల నుండి కార్మిక ,ఉద్యోగుల సమస్యల కోసం హక్కుల కోసం అహర్నిశము పనిచేస్తూ అనేక ఉద్యమాలు నిర్మిస్తూ ఖమ్మం జిల్లాలో యూనియన్ బలోపేతానికి తన వంతుగా కృషి చేసి, కంపెనీ స్థాయి 16 జిల్లాల ప్రధాన కార్యదర్శిగా ఎంపికై మూడు దఫాలుగా పనిచేసి,ప్రస్తుతము రాష్ట్రస్థాయి పదవికి ఎంపిక అయినారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ అనేక కార్మిక ఉద్యమాలు నిర్మించి వాటిలో విజయం సాధించాన వాటిలో ప్రధానమైనవి సబ్ష్టేషన్ల లో పనిచేసే కార్మికులను జేఎల్ఎంలుగా నియమించే దానిలో, టీటఫ్ ఏర్పడి సబ్ స్టేషన్ కార్మికులను సంస్థలో విలీనం చేసిన పోరాటం లోనూ, వేతన ఒప్పంద సమయంలో అధిక వేతనాలు సాధించటం ,అన్ మేన్ కార్మికులకు స్కిల్ వేతనాలు సాధించే పోరాటంలోనూ , పీస్ రేట్ కార్మికులకు జీతాలు పెంపుదల లోనూ,, సంస్థలు కార్మికులకు కనీస వేతనాలు, ఈపీఎఫ్ సాధించే పోరాటాలలోను, విస్తృతంగా కార్మికులను ఐక్యము చేసి చైతన్యపరిచే అనేక ఉద్యమాలు నిర్మించి , మెరుగైన వేతనాలు ఇప్పించడానికి విశేష కృషి చేసినారు.జిల్లా స్థాయిలోనూ, కంపెనీ స్తాయి వరంగల్ లోనూ, హైదరాబాదులోనూ



జరిగే పోరాటాలకి విశేష కృషి జరిపినారు. తన సేవలకు గుర్తింపుగా ప్రస్తుతం రాష్ట్ర స్థాయి ఉపాధ్యక్ష పదవి కి ఎంపిక అయినారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులకు హక్కులు కల్పించడంలో విఫలమైన సందర్భాలలో ఆర్టీసీ, ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, ఉద్యోగుల పోరాటాలలో ను తమ సహకారాన్ని అందజేసినారు. అంతేగాక విద్యుత్ ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమంలో, కార్మిక సంక్షేమ కార్యక్రమాలలోనూ, వివిధ స్థాయిలలో అధికారులతో చర్చలు జరపటం లోను సమస్యలు పరిష్కరించడంలోనూ ఇతర యూనియన్లతో కలిసి ఐక్య పోరాటాలలోను కీలక పాత్ర పోషిస్తూ, ఎంపీడీసీఎల్లో ప్రమోషన్లు సాధించటం లోను, ట్రాన్స్ఫర్స్ ఒక క్రమబద్ధంగా జరపడానికి యాజమాన్యాన్ని ఒప్పించి విజయం సాధించారు. కార్మిక సంక్షేమ పథకాలైన కోటి రూపాయల బీమా, ట్రస్ట్ ఏర్పాటు విషయంలోనూ, ఇన్సూరెన్స్ సంబంధించి అనేక విషయాలలో యాజమాన్యంతో చర్చలు జరిపింది వాటికి అమలకు విశేష కృషి చేసినారు.

**బాధ్యత పెరిగినది ఎం ప్రసాద్**

ప్రస్తుత రాష్ట్రస్థాయి ఉపాధ్యక్ష పదవిలో ఉండటం వల్ల ఇటు ఖమ్మం, వరంగల్ తెలంగాణ వ్యాప్తంగా అనేక ఉద్యమాలు నిర్మించి ఆర్టిజన్ కన్వర్షన్ లోను, పీసు రేటు కార్మికులకు కనీస వేతనాలు ఇప్పించడానికి ,విద్యుత్ శాఖలో అందరికీ పెన్షన్ డిమాండ్ తో పాటు రాబోయే రోజులలో కార్మికులను ఉద్యోగులను చైతన్య పరుస్తూ యాజమాన్యాన్ని ప్రభుత్వాన్ని ఒప్పించడానికి కావలసిన కార్యాచరణ ప్రణాళికలు చేయవలసిన బాధ్యత ఉందని ,ఈ సమస్యలు పరిష్కారం వరకు తను అవిశ్రాంతంగా పనిచేయవలసి ఉందని తెలియజేశారు ఈ కమిటీకి ఎంపిక చేసిన రాష్ట్ర కమిటీకి, ఎల్లవేళలా అండదండలుగా ఉంటున్న కార్మిక, ఉద్యోగ , ఉ న్నతాధికారులకు నన్ను అభిమానించే ప్రతి ఒక్కరికి, పేరుపేరునా ధన్యవాదాలు చేసినారు.

# ఆదరిస్తే అందలమెక్కుతాడు...

- వాలీబాల్‌లో తురం ఖాన్... పుట్టెడు కష్టాల్లో ఉన్నాడు..
- వాలీబాల్ క్రీడలోజాతీయ స్థాయికి ఎదిగిన ఆదివాసి యువకుడు తురం నవీన్
- చేయూతలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్న యువ కెరటం
- ఆదివాసి క్రీడాకారుడుని ఆదుకోవడంలో ప్రభుత్వం అధికారులు. చిన్న చూపు
- దాతలు చేయి అందిస్తే అంతర్జాతీయ స్థాయికి ఎదిగే ఛాన్స్
- జైపూర్ నేషనల్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనేందుకు చార్జీలు లేక!

**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

కృషి పట్టుదల నైపుణ్యం ఉంటే విజయం వారి సొంతం అని నిరూపిస్తున్నాడు వాలీబాల్ క్రీడాకారుడు ఆదివాసి యువకుడు తురం నవీన్. తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం పాత మారేడుబాక, గుండి వారి గుంపుకు చెందిన తుర్రం నవీన్ నిరుపేద ఆదివాసి కుటుంభంలో జన్మించాడు. తనకు పాఠశాల విద్య నుండి వాలీబాల్ క్రీడ అంటే బాగా ఆసక్తి. నవీన్ కి వాలీబాల్ క్రీడ పట్ల ఉన్న ఆసక్తిని గమనించిన కిన్నెరసాని క్రీడా పాఠశాల పి ఈ టి రాంబాబు నవీన్ క్రీడా గురువు వాలీబాల్ క్రీడలో తర్ఫీదు ఇచ్చి మెలకువలు నేర్పాడు. పాఠశాల స్థాయిలో అనేక టోర్నమెంటులో పాల్గొన్న నవీన్ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ప్రతిభకు పదును పెడుతూ కఠోర శిక్షణ తీసుకుంటూ వాలీబాల్ క్రీడలో రాణిస్తూ జిల్లా రాష్ట్రం జాతీయ ఇలా అనేక స్థాయిలో ఆడి అంచలంచలుగా ఎదిగాడు. వాలీబాల్ ప్రీమియర్ లీగ్ పోటీల లో చెన్నై జట్టులో ప్రాతినిధ్యం వహించి ఆ ప్రీమియర్ లీగ్ పోటీలలో కూడా తన ప్రతిభను చాటాడు. ఇదంతా ఒక ఎత్తైతే ఆదివాసి నిరుపేద అయిన నవీన్ కు ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతుండగా ప్రభుత్వం నుండి గాని భద్రాచలం ఐటిడిఏ దాతల నుండి




గాని సరైన ఆర్థిక సహాయం ప్రోత్సాహం అందడం లేదు. రోజువారి కూలికి వెళ్తే గాని కుటుంబం గడవని ఆ నిరుపేద కుటుంబం తల్లిదండ్రులు అప్పో సప్పో చేసి తమకు




చేతనైన వరకు నవీన్ కు ఓ మేరకు సహకారం అందించారు. నవీన్ రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడాకారుడు ఎదుగుతున్న కొద్దీ ఆర్థిక అవసరాలు కూడా అంతే స్థాయిలో పెరుగుతున్నాయి. ఇటు తల్లిదండ్రులను డబ్బులు అడగలేక వాలీబాల్ క్రీడలో వస్తున్న రాష్ట్ర జాతీయస్థాయి అవకాశాలను వదులుకోలేక ఏం చేయాలో పాలు పోక నవీన్ ఆందోళన చెందుతున్నాడు. ఎంతటి ప్రతిభ నైపుణ్యం క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభ నైపుణ్యంతో పాటు డబ్బు కీలకపాత్ర పోషిస్తుంది అనేది జగమెరిగిన సత్యం. నవీన్ వాలీబాల్ క్రీడలో ఎంతో పట్టుదలతో కృషితో రాణిస్తున్నప్పటికీ ఆర్థిక సమస్యలతో ముందడుగు వేయలేకపోతున్నాడు. ఎందరో ఆదివాసి గిరిజన క్రీడాకారులకు ఆర్థికంగా ప్రోత్సాహం ఇచ్చే భద్రాచలం ఐటిడిఏ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ స్థాయి వరకు ఎదిగిన వాలీబాల్ క్రీడాకారుడు తురం నవీన్ ని గుర్తించడంలో వెనుకబడిందనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ భద్రాచలం ఐటిడిఏ క్రీడాకారుల కోటాలో తన స్థాయికి తగిన







ఉద్యోగ అవకాసం కల్పిస్తే తన కుటుంబాన్ని పోషిస్తూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వాలీబాల్ క్రీడలో రాణించి జన్మనిచ్చిన ప్రాంతానికి తెలంగాణ రాష్ట్రానికి దేశానికి పేరు ప్రతిష్టలు తెచ్చి పెడతానని నవీన్ గర్వంగా చెప్తున్నాడు.

**నేషనల్ ఛాంపియన్ షిప్‌కి జైపూర్‌కి వెళ్లడానికి చార్జీలు లేక**

గత కొద్ది రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన సెలక్షన్లలో తుర్రం నవీన్ నేషనల్ సీనియర్ వాలీబాల్ ఛాంపియన్ షిప్ లో తెలంగాణ రాష్ట్రం తరపున ఆడేందుకు సెలెక్ట్ అయ్యాడు. ఆ వాలీబాల్ క్రీడలుఈ నెల 7-13 తేదీల మధ్య రాజస్థాన్ జైపూర్‌లోని సవాయ్ మాన్ సింగ్ స్టేడియంలో 69వ పురుషులు మరియు మహిళల 2025 సీనియర్ నేషనల్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలో పాల్గొనవలసిన నవీన్ పి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా విభాగం కనీసం దారి ఖర్చులు చార్జీలు నిమిత్తం ఇవ్వవలసిన డబ్బులు కూడా ఇవ్వలేదు. దీంతో నవీన్‌కి రాజస్థాన్ వెళ్లడానికి చార్జీలు కూడా లేక దాతల చేయూతకోసం ఎదురు చూస్తున్నాడు. ఐదు సంవత్సరముల అనంతరం ఈ క్రీడలు నిర్వహిస్తుండగా ఈ క్రీడల్లో పాల్గొనేందుకు సెలక్షన్ జరిగి కొద్ది రోజులలోనే ఈ జాతి స్థాయి క్రీడలలో పాల్గొనే పరిస్థితి రావడంతో కనీసం డబ్బులు సర్దుబాటు చేసుకునే వ్యవధి లేక ఆర్థిక వెసులుబాటు కలగక ఆందోళనకు గురవుతున్నాడు.

దాతలు సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాడు. దాతలు ఆర్థిక సహాయం అందించడానికి సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9553110867.

## ఎస్టీఎఫ్ డైరీని ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సోమవారం ప్రజాభవన్లో ఎస్టీఎఫ్, క్యాలెండర్ మరియు డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు, సంఘాల నాయకులకు నూతన & సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. డైరీ ఆవిష్కరణ సందర్భంగా ఎస్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రభుత్వం నుంచి ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, డిఏలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఎఫ్ ప్రధాన కార్యదర్శి పోచయ్య, వివిధ జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బీజేపీ ఆఫీస్ ముట్టడి విజయవంతం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని మాల మహానాడు సంఘాల జేఏసీ పలు సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం లో బిజెపి పార్టీ ఆఫీసు ను ముట్టడించడం జరిగింది ఈ సందర్భంగా పోలీసులు నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నేత గుంతేటి వీరభద్రం మాల మహానాడు గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ మాల మహానాడు నేతలు దామల్ల సత్యనారాయణ కొరివి దయానంద్ కొట్టే సుధాకర్ దాసరి శ్రీనివాస్ గాదరి బాబు కరాటే వేణు జమ్మి వీరబాబు పేరం మల్లయ్య కుమ్మరి వీరబాబు దారా సంజీవరావు నల్లపు రమేష్ బింద రమేష్ చింతపల్లి వెంకన్న నారుమల్ల వెంకన్న మీనయ్య తోగరు భాస్కర్ ఫిరంగి నరసింహారావు మున్నా అంతోటి నవీన్ సైదా చప్పిడి ప్రభాకర్ జి శ్రీనివాస్ పి ఉపేందర్ జంగం రమేష్ తొగరు రమేష్ చింతల రవి ఎజ్జు ఏలియా కొర్లపాటి చిరంజీవి కొట్టే నాగేందర్ నామ ఏసురత్నం కొప్పుల రామారావు జి అంజి చింతమల్ల బాబు అంబడపూడి పేతురు తదితర నాయకులు పాల్గొన్నారు.

## దళిత వాడల సమస్యలను పరిష్కరించాలి




- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నంది పాటి మనోహర్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో కెవిపిఎస్ పాలేరు నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం పాపిట్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ పాల్గొని మాట్లాడుతూ గత ఎన్నికల ముందు దళితులకిచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, దళిత వాడల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితులకు అరకొరగా ఉన్న స్మశానవాటికలు కూడా ఆక్రమణకు గురయ్యాయని, జీవో నెంబర్ 1235 ప్రకారం దళిత వాడకు రెండు ఎకరాల భూమి స్మశాన స్థలం కేటాయించాలని జీవో ఉన్నప్పటికీ అమలు కాక ఉన్నచోట ఆక్రమణకు గురవుతున్నాయి వాటిని కాపాడి దళితులకు కేటాయించాలని వారు తెలిపారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వం లో నిర్మించిన కమ్యూనిటీ హాల్స్ అసంపూర్తిగా ఉన్నాయని తక్షణమే అవి నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల జనరల్ బాడీ సమావేశాలు జరిపి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో కెవిపిఎస్ పాలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు బండి రమేష్, కెవిపిఎస్ డివిజన్ ఇంచార్జ్ పాపిట్ల సత్యనారాయణ, డివిజన్ నాయకులు కొమ్ము శ్రీను, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బషీర్, కెవిపిఎస్ మండల నాయకులు పొట్ట పెంజర స్టాలిన్, భాస్కరరావు, రామనాదం, కొమ్ము రాంబాబు, సైదులు, రాము, వెంకట్రావు, అశోక్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దయాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన అంబటి, ఉమ్మినేని



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

రాష్ట్ర రెవిన్యూ సమాచార గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డికి జిల్లా టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు తోటకూరి శ్రీనివాసరావు, మండేపూడి పిచ్చయ్య, లతా, పద్మ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినారు.

## ప్రజా ప్రభుత్వంలో పల్లెలన్నీ అభివృద్ధి...



చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనలో పల్లెలన్నీ సస్యశ్యామలం అవుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం మండల పరిధిలో వందనం గ్రామంలో మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ పాషా, గ్రామ అధ్యక్షులు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన సీసీ రోడ్ల శంకుస్థాపన లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో మధిర నియోజకవర్గంలో ప్రతి పల్లెలో అభివృద్ధి ముందుందని రాబోయే నాలుగు సంవత్సరాలలో రోడ్లు లేని గ్రామాలను మనం చూడబోమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మడిపల్లి భాస్కర్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కొప్పుల గోవింద రావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కన్నెబోయిన గోపి పందిల్లపల్లి ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం, కాంగ్రెస్ నాయకులు షేక్ బడే సాహెబ్ వద్దండు సాహెబ్ సంఘం మండల అధ్యక్షురాలు తోటకూర ప్రగతి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రామకృష్ణ బీసీ సెల్ మండల అధ్యక్షులు చట్టు వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ మండల నాయకులు వనం చిన్నప్ప తడికమల్ల రమేష్ మైనార్టీ మండల నాయకులు షేక్ మసీద్ షేక్ ఖాసిం కంసాన్ శేషు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన



దుమ్ముగూడెం కెరటం న్యూస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ భద్రాచలం ఏఎస్పీ విక్రమ్ సింగ్ ఐపీఎస్ల ఆదేశాల మేరకు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా సోమవారం దుమ్ముగూడెం మండలం కేంద్రం లక్ష్మీనగరం సెంటర్లో దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్ లేకుండా మోటార్ సైకిల్ లను నడుపుతున్న వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సిఐ బి. అశోక్ మాట్లాడుతూ-గత 2024 సంవత్సరం లో దుమ్ముగూడెం మండలంలో అన్ని రకాల రోడ్ యాక్సిడెంట్ కేసులు 17 నమోదయాయని, మొత్తం 12 మంది వాహనదారులు చనిపోయారని, చనిపోయిన వారిలో అందరూ హెల్మెట్ లేకపోవడం వల్ల తలకు బలమైన గాయాలు తగిలి చనిపోయారని, హెల్మెట్ ధరించి ఉంటే వీరందరి ప్రాణాలు నిలబడేవని తెలిపారు ఈ సందర్భంగా యాక్సిడెంట్లకు సంబంధించిన ఫోటోలను, వీడియోలను ఉదాహరణగా చూపిస్తూ కౌన్సెలింగ్ నిర్వహించారు జరిగింది. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎస్ఐ పి.గణేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కబడ్దార్ రమేష్ బిధూరి...

- మండి పడ్డ ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్...
- దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో బీజేపీ నేత దిష్టి బొమ్మ దహనం
- ప్రియాంక పై వివాదాస్పద వ్యాఖ్యలకు ఖమ్మంలో నిరసన జ్వాలలు

వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ మాజీ ఎంపీ, ఢిల్లీ అసెంబ్లీ కల్కాజీ బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరి ప్రియాంక గాంధీ వాద్రా పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మరియు కాంగ్రెస్ మహిళల ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి బీజేపీ ఎంపీ, ఢిల్లీ అసెంబ్లీ కల్కాజీ బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నగర మేయర్ పునుకొల్లు నీరజ మరియు డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ ముక్తార్ లు మాట్లాడుతూ.. బీజేపీ నాయకులకు మహిళలంటే చిన్న చూపు చూస్తుందని, ఇప్పటికైనా అనుచిత వాఖ్యలు చేసిన అభ్యర్థి టికెట్‌ను రద్దు చేయాలని రానున్న రోజుల్లో



ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని బీజేపీ ప్రభుత్వం మహిళలకు క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఓబీసీ కిసాన్ కాంగ్రెస్, ఎస్సీ సెల్, సేవాదళ్



అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ గౌస్, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, పల్లెబోయిన భారతి చంద్రం, కన్నం వైష్ణవిప్రసన్న, ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, గజ్జి సూర్యనారాయణ, భవాని, ప్రత్తిభారెడ్డి, రమాదేవి, జ్యోతి, లక్ష్మి, నాగమణి, నీలవేణి, సుగుణ, ఉమాదేవి, జ్యోష్ణ, సమీరా, రహేమా, వాసిం, గద్దం వెంకటయ్య, మహమూద్, సంపటం నరసింహారావు, నూకారపు వేంకటేశ్వరరావు, బండి నాగేశ్వరరావు, జహీర్ భాయ్, రజి భాయ్, యశ్వంత్, సాయి, సురేష్ నాయక్, జాని, పాషా, మండపల్లి నాగమణి, తూములూరి లక్ష్మి నరసింహారావు, ఏలూరి రవి కుమార్, కిలారి అనిల్, దొడ్డా ప్రవీణ్, జెర్రిపోతుల అంజనీ కుమార్, బచ్చలికూర నాగరాజు, బోదేపూడి రాజా,పర్వత శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించి, పెండింగ్ లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. సత్తుపల్లి మండలం గంగారం పి.హెచ్.సి. కు చెందిన ఎన్. మారేశ్వరి తాను కాంటిన్జెంట్ వర్కర్ గా పని చేస్తున్నానని, తనకు నెలకు 5 వేల రూపాయల జీతం ఉందని, గత 30 నెలలుగా హెచ్.డి.ఎస్. బడ్జెట్ లేదని వేతనం ఇవ్వడం లేదని, పెండింగ్ వేతనాలు ఇప్పిస్తూ ఫుల్ టైం లేదా



పార్ట్ టైం కాంటిన్జెంట్ వర్కర్‌గా నియమించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి రాస్తూ పరిశీలించి వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తల్లాడ మండలం కలకొడిమ గ్రామానికి చెందిన ఆదూరి శిరీషా తాను నిరుపేద ఎస్సీ కుటుంబానికి చెందిన మహిళ అని, గతంలో ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు చేసుకున్నానని, ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో తన పేరు రాలేదని, తనకు ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కారేపల్లి మండలానికి చెందిన బాదావత్ రాము ఏన్కూరు మండలం గార్లొడ్డు గ్రామంలోని లక్ష్మీ నరసింహస్వామి టెంపుల్ లో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న నారాయణరావును పర్మా అనంత రామయ్య ట్రస్ట్ కు చేసిన అక్రమ డిప్యూటేషన్ ను రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అదనపు కలెక్టర్ కు రాస్తూ దేవాదాయ శాఖ దగ్గర నుంచి నివేదిక తెప్పించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, డి.ఆర్.ఓ. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే ఎక్సెలెన్స్ అవార్డుకు ఖమ్మం వాసి

## దగ్గుపాటి రమాదేవికి దక్కిన అవార్డు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

హైదరాబాదులో త్యాగరాయ గాన సభ వేదిక ఆడిటోరియంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని హెూప్ స్వచ్ఛంద సేవాసమితి %ఽ% సింధు ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఖమ్మం ప్రాంతానికి చెందిన సామాజిక సేవకరాలు దగ్గుపాటి రమాదేవి సావిత్రిబాయి పూలే ఎక్సెన్స్ నేషనల్ అవార్డు 2025 ను ఫిలిం అకాడమీ అసోసియేషన్ ఈసీ మెంబర్ , మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల్ , ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు రమేష్ కుమార్ మాదిగ , తెలంగాణ




ఉద్యమకారుడు చెరుకు సుధాకర్ సతీమణి చెరుకు లక్ష్మి , హైదరాబాద్ వాసి ప్రముఖ వాస్తు నిపుణులు సిద్ధాంతి శర్మ , మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ మోడల్ 2023 సుగుణ ల చేతుల మీదుగా అందుకున్నారు . ఈ సందర్భంగా అవార్డు గ్రహీత దగ్గుపాటి రమాదేవి మాట్లాడుతూ తను చేసిన సేవలను గుర్తించి హెూప్ స్వచ్ఛంద సేవాసమితి %ఽ%



సింధు ఆర్ట్స్ అకాడమి ఫౌండర్ %ఽ% ప్రెసిడెంట్ దైద వెంకన్న , ట్రెజరర్ పి.ప్రవీణ్ , అడ్వైసర్ హమీద్ ఖాన్ లు సేవారంగంలో అందించిన విశిష్ట సేవలను అభినందిస్తూ ప్రశంస పత్రం ను అందిస్తూ సావిత్రిబాయి పూలే ఎక్సెన్స్ నేషనల్ అవార్డు 2025 ను ఇవ్వారని పేర్కొన్నారు . ఈ అవార్డు రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# డిప్యూటీ సీఎంని కలిసిన సర్వ శిక్షా అభియాన్ ప్రతినిధుల బృందం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**


సమ్మెలో ఉన్న సమగ్ర సర్వ శిక్షా అభియాన్ సిబ్బంది ఆర్థికేతర అంశాల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉన్నది. క్యాబినెట్ సబ్ కమిటీలో చర్చించి న్యాయం చేస్తాము.ప్రజా భవన్ లో ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ఎం ఎల్ సి ప్రొఫెసర్ కోదండ రాం తో కలిసిన ప్రతినిధి బృందం. డిమాండ్ల పై సాధ్యమైనంత త్వరలో సమస్యకు ఒక సానుకూలమైన రీతిలో స్పందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది.సమ్మె కాలంలో వేతనం కూడా ఇవ్వడానికి సిద్ధం సమగ్ర శిక్షా



ఉద్యోగులు నెల రోజులుగా నిరసన చేస్తున్న విషయం విదితమే..సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారికి సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న సీతానగరం రైతులు

- **పది రోజుల వ్యవధిలో రెండుసార్లు వ్యవసాయ మోటార్ల వైర్లు దొంగతనం**
- **దొంగతనాలు అరికట్టేందుకు పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలని కోరుతున్న రైతులు**





**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

తాము పొలాలకు అమర్చుకున్న వ్యవసాయ మోటార్లకు సంబంధించిన వైర్లను కొందరు గుర్తు తెలియని దొంగలు తరచూ తొంగిలిస్తుండటంతో పలువురు ఆదివాసిగిరిజన రైతులు బెంబేలెత్తుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం సీతానగరం చిన్న బండి రేవు గ్రామానికి చెందిన పలువురు రైతులు సీతానగరం గ్రామాన్ని ఆనుకుని గోదావరి నది గుబ్బల మంగి వాగు సమీపంలో ఉన్న లక్ష్మీనరసింహారావుపేట గ్రామానికి చెందిన వ్యవసాయ భూములలో రైతులు మిర్చి పంట వరి పంటలు సాగు చేస్తున్నారు. ఈ పంటలకు సాగు నీరు అందించేందుకు గాను పొలాలను ఆనుకొని ఉన్న గుబ్బల మంగి వాగు, గోదావరి నదిని ఆధారంగా చేసుకొని త్రీఫేస్ కరెంటు ద్వారా మోటార్లు ఏర్పాటు చేసుకొని మిర్చి పొలాలకు వరి పొలాలకు సాగునీరు అందిస్తున్నారు. అయితే ఈ పొలాలు సీతానగరం గ్రామానికి సుమారు కిలోమీటర్ పరిధిలో దూరంగా ఉండడంతో రైతులు తమ వ్యవసాయ పనులు రోజువారి పగటిపూట పూర్తి చేసుకొని ఇంటికి వచ్చేస్తుంటారు. దీన్ని అదునుగా తీసుకున్న కొందరు గుర్తుతెలియని దొంగలు ఆదివారం రాత్రి సమయంలో పూనెం ధర్మయ్య, ఎనిక లక్ష్మయ్య,పూనెం నాగేశ్వరరావు, పూనెం లక్ష్మయ్య, అల్లం నాగేశ్వరరావు, బోడ లింగయ్య లకు చెందిన సుమారు 400 మీటర్ల మోటర్ ప్యానెల్ బోర్డు నుండి సబ్ అసబుల్ మోటార్ కి విద్యుత్ సరఫరాని అందించే ఫోర్ స్టేర్ వైరుని దొంగిలించారు. యధావిధిగా రైతులు ఉదయం పూట తమ పొలాలలో ఉన్న మోటార్ల వద్దకు వచ్చి చూడగా ప్యానల్ బోర్డులు నుండి మోటారుకు అమర్చబడిన వైర్లు కత్తిరించబడి ఉండడంతో మళ్లీ దొంగతనం జరిగిందని రైతులు గుర్తించారు. దొంగలించబడ్డ మోటార్ వైర్ల విలువ సుమారు 70 వేల రూపాయల వరకు ఉంటుందని రైతులు తెలిపారు. ఇదే మోటార్లకు సంబంధించి గడచిన డిసెంబర్ నెల 26వ తేదీన కూడా గుర్తుతెలియని దొంగలు మోటార్ వైర్లను దొంగిలించారు. దీనికి సంబంధించి అప్పట్లో దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ లో రైతులు ఫిర్యాదు కూడా చేసి ఉన్నారు. పంటలకు సాగునీరు అందించే తరుణం కావడంతో మళ్లీ వేల రూపాయలు ఖర్చు చేసి కొత్తగా వైర్లు కొనుక్కొని మోటార్లకు బిగించి తిరిగి మోటార్లను రైతులు ఉపయోగిస్తున్నారు. కేవలం పది రోజులు వ్యవధిలోనే దొంగలు మళ్లీ వైర్లు దొంగతనానికి తెగబడడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు ఒకపక్క పంటలకు నీరు అందించే కీలక సమయంలో వేల రూపాయలు విలువచేసే ఖరీదైన మోటార్ వైర్లను దొంగలు కాజేస్తుండడంతో మళ్లీ కొత్త వైరు కొని వేయాలంటే తలకి మించిన భారంగా మారుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గడచిన సంవత్సరంలో ఇదే ప్రాంతంలో పూనం ధర్మయ్య అనే రైతుకు చెందిన 70 వేల విలువ గల మోటార్ ప్యానెల్ బోర్డు, అల్లం నాగేశ్వరావు అనే రైతుకు చెందిన 40 వేల రూపాయలు విలువగల మోటారు వైర్లు దొంగలు దొంగదించారు. మోటర్లుద్వారా రాత్రిపూట పంటలకు నీరు అందిస్తుండగా విద్యుత్ సరఫరా అవుతుండగానే మోటార్లను చాకచక్యంగా వైర్లు కత్తిరించి వైర్లను దొంగలిస్తూ ఉండడంతో ఇది కచ్చితంగా కరెంటు పనిపై పూర్తి అవగాహన ఉన్న దొంగల పనేనని రైతులు అనుమాన వ్యక్తం చేస్తున్నారు. పంట పొలాల వద్ద కనీసం పాకలు కూడా లేకపోవడంతో చలి విపరీతంగా పెరుగుతున్న ప్రస్తుత రోజుల్లో కాపలా పడుకోవాలంటే తీవ్ర ఇబ్బందిగా ఉన్నదని రైతులు వాపోతున్నారు. గతంలో ఈ పొలాలకు రావాలంటే సీతానగరం గ్రామం మీదుగా ఏకైక మార్గం ఒకటే ఉండేదని ప్రస్తుతం సీతారామ ప్రాజెక్టు కరకట్ట నిర్మాణం వలన ఈ పంట పొలాల చుట్టూ కరకట్ట ద్వారా మార్గం ఏర్పడడంతో దొంగలు ఆటోల పై ద్విచక్ర వాహనాలపై సునాయాసంగా పొలాల వద్దకు వచ్చి దొంగతనాలకు పాల్పడుతున్నారని రైతులు వాపోతున్నారు. ఈ వరుస దొంగతనాలకు పాల్పడే దొంగలకు దుమ్ముగూడెం పోలీసులు గట్టినిఘా ఏర్పాటు చేసి దొంగతనాలను అరికట్టాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కోడి కత్తులు తయారు చేసి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులపై బైండోవర్ కేసు

**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

కోడి కత్తులు తయారుచేసి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను దుమ్ముగూడెం పోలీసులు అరెస్టు చేసి వారిపై బైండోవర్ కేసు నమోదు చేశారు. దుమ్ముగూడెం మండలం పెద్ద ఆర్లగూడెం గ్రామానికి చెందిన కారం చలపతి, కారం కన్నప్ప రాజు అనే ఇద్దరు వ్యక్తులను వారి ఇంటి వద్ద కోడిపందాలు ఆటకు వినియోగించే కోడి కత్తులు తయారు చేస్తుండగా అదుపులోకి తీసుకొన్నారు. దుమ్ముగూడెం మండలం పెద్ద ఆర్లగూడెం గ్రామానికి చెందిన వీరిద్దరూ కొలిమి పని చేస్తూ ఇంటి పనులు,వ్యవసాయ పనుల్లో వినియోగించే గొడ్డలి, కొడవళ్ళు తయారు చేస్తుంటారు. దీనిలో భాగంగానే వీరిద్దరూ కోడిపందాల ఆటల నిర్వాహకుల వద్ద నుండి వచ్చిన డిమాండ్ ప్రకారం కోడి కత్తులను తయారు చేస్తున్నారు. వీరి వద్ద నుండి 15 కోడి కత్తులను స్వాధీనం చేసుకొని, వీరిద్దరినీ దుమ్ముగూడెం మండలం తహసిల్దార్ గారి ఎదుట ప్రవేశపెట్టి ఒక సంవత్సర కాలానికి లక్ష రూపాయల మొత్తానికి బైండోవర్ చేయించడం జరిగింది. కొంతమంది అసాంఘిక కార్యకలాపాల శక్తులు తెలంగాణ చత్తీస్గఢ్ సరిహద్దు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాన్ని ఆసరాగా చేసుకుని సరిహద్దు ప్రాంతంలో కోడిపందాలు ఆటను నిర్వహిస్తూ ఆదివాసి ప్రజలను ఆర్థికంగా నష్టపరుస్తున్నారనీ కోడిపందాలు, పేకాట ఇతర జూదం వంటి కార్యకలాపాలు ఎవరి నిర్వహించిన సహకరించిన పాల్గొన్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొని బడతాయని . వారం రోజుల క్రితం ఇదే సరిహద్దు ప్రాంతంలో కోడిపందాలో ఆటను ఆడుతున్న 25 మంది వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 15 బైక్ లను,నగదు రూ. 11110/- స్వాధీనం చేసుకోవడం జరిగింది. దుమ్ముగూడెం పోలీసులు తెలిపారు.

# సామాజిక సేవ ఓ వరం: కలెక్టర్

- **పిఎస్ఆర్ ట్రస్టు క్యాలెండర్ ఆవిష్కరణ**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

సామాజిక సేవ ఓ వరం లాంటిదని సామాజిక చైతన్యానికి, అభివృద్ధికి కృషి చేయడం ముఖ్యంగా విద్యాభివృద్ధికిచేయూతనివ్వడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు రూపొందించిన 2025 సంవత్సర క్యాలెండర్ను స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు పేద, -మధ్యతరగతి విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తూ చేయూతనివ్వడం అభినందనీయమన్నారు. ట్రస్టు సేవలు మరింత విస్తృత పర్చాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పరిశ పుల్లయ్య, కనపర్తి వెంకటేశ్వర్లు, నంబూరి శంకర్రావు, మీడియా ప్రతినిధులు ఏనుగు వెంకటేశ్వరరావు, నలజాల వెంకట్రావు, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లిలో పెట్రేగిపోతున్న సిండికేట్ ఆగడాలు

- **తనిఖీల పేరుతో దాడులు**
- **చీమలపాడులో నిలదీసిన గ్రామస్తులు**

**కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**

కారేపల్లి మండలంలో సిండికేట్ ఆగడాలు పెట్రేగి పోతున్నాయి. ఎక్సైజ్, పోలీసు శాఖ చేయాల్సిన పనులను సైతం సిండికేట్ తన ప్రయివేట్ సైన్యం చేయిస్తూ గ్రామాల్లో భయాందోళలను సృష్టిస్తుంది. కారేపల్లి మండలంలోని మద్యం దుకాణాలు నుండి కాకుండా వేరే ప్రాంతాలనుంచి మద్యం తీసుకవస్తున్నారంటూ మద్యం దుకాణాల ప్రయివేటు సైన్యం కిరాణా షాపులలో తనిఖీలు, దాడులకు పాల్పడుతుంది. సోమవారం చీమలపాడు ప్రాంతచంలో మద్యం సిండికేట్ మనుషులు కిరాణ షాపులలో తనిఖీలు చేస్తున్నారు. మీరు ఎవరు అని ప్రశ్నించినా పట్టించుకోకుండా తనిఖీలు చేస్తుండటంతో తెలంగాణ గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్‌నాయక్ వారిని నిలదీశారు. సిండికేట్ అయి ధరలు పెంచినా తమ వద్దనే బెల్టు షాపులకు మద్యం తీసుకవెళ్ళాలని డిమాండ్ చేయటం ఏమిటని ప్రశ్నించారు. మద్యం నియంత్రించాల్సిన ఎక్సైజ్, పోలీసు పనులను మీరే చేస్తానని నిలదీశారు. మీపై పోలీసులకు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న మద్యం యాజమానులు బుజ్జగింపు చర్యలు చేపట్టారు. మరో సారి ఇలాంటి చర్యలు చేయమంటూ సర్ధిచెప్పే ప్రయత్నం చేశారు. అయినా గ్రామస్తులు ససేమిరా అంటూ వారిని నిలదీశారు. గ్రామస్తులను మాటలలో పెట్టి మద్యం వ్యాపారులు అక్కడి నుండి జారుకున్నారు.

**మద్యం వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి**

సిండికేట్‌గా ఏర్పడి అధిక ధరలకు మద్యం విక్రయించటంతో పాటు గ్రామాలలో కిరాణాషాపులపై దాడులకు తెగబడుతున్న మద్యం షాపు యాజమానులపై చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్‌నాయక్ డిమాండ్ చేశారు. కిరాణాషాపులపై మద్యం వ్యాపారులు దాడు చేయటంపై గిరిజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఉన్నతాధికారులకు పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.